క్లుప్తంగా

వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం

మాచర్ల: పట్టణంలోని రింగురోడ్డు సెంటర్‌లో ఉన్న దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, చల్లా కాశయ్య, మోహన్, శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ వేముల కల్యాణి, కో–ఆప్షన్ మెంబర్ అనంతరావమ్మల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చారు. చంద్రబాబుకు తగిన శాస్తి జరిగిందని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు కొమెర రమేష్, దుర్గారావు, వేముల వెంకట్రావు, దుర్గారావు పాల్గొన్నారు.

రాయితీపై గడ్డికోత యంత్రాలు

రెంటచింతల: రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు 40 శాతం రాయితీపై గడ్డికోత యంత్రాలను అందజేస్తుందని స్థానిక పశువైద్యాధికారి బషీర్ శనివారం తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.33,700 ఉన్న గడ్డియంత్రాన్ని ప్రభుత్వం పాడి రైతులకు 40 శాతం సబ్సిడీ పోగా రూ.20,382లకే అందజేయడం జరుగుతుందన్నారు. గడ్డియంత్రం అవసరమైన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గురజాలలో నాకాబందీ



గురజాల: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు శనివారం ఉదయం నాకాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఎక్కడనుంచి ఎక్కడకు వెళ్తున్నారని సమాచారం అడిగి డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రయాణికులకు, వాహనదారులకు వివరించారు. ఎస్ఐలు టి.అశోక్‌బాబు, బి.అనంత కృష్ణ, ఏఎస్ఐ స్టాలిన్, హెడ్ కానిస్టేబుల్ కొండలు తదితరులున్నారు.

కామేపల్లి ఇన్‌చార్జి సర్పంచ్‌గా షేక్ నాగూర్‌బీ



పిడుగురాళ్లరూరల్: మండలంలోని కామేపల్లి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచ్‌గా షేక్ నాగూర్‌బీ సలాం గ్రామ సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ నూతన సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాగూర్‌బీ సలాంకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి, ఉన్నం శ్రీను పాల్గొన్నారు.

విస్తృతంగా బందోబస్తు



మాచర్ల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా అర్బన్ సీఐ టి.బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు పలు ప్రాంతాలలో మోహరించి తనిఖీలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రాలు

సత్తెనపల్లి: ప్రభుత్వం పశుపోషకులకు సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రాలు (చాఫ్‌కట్టర్) పంపిణీ చేస్తోందని పశుసంవర్ధకశాఖ సత్తెనపల్లి సహాయ సంచాలకులు డాక్టర్ మంగు శ్రీనివాసరావు శనివారం తెలిపారు. వివిధ మండలాల్లోని పశుపోషకులకు సరఫరా చేసేందుకు సత్తెనపల్లి ఏరియా పశువైద్యశాలకు ప్రభుత్వం 21 చాఫ్‌కట్టర్ యంత్రాల్ని సరఫరా చేసినట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 2 హెచ్‌పీ, 3 బ్లేడ్ చాఫ్ కట్టర్ పూర్తి ధర రూ.33,970 కాగా 40 శాతం సబ్సిడీ అంటే రూ.13,588 పోను పశుపోషకులు చెల్లించాల్సింది రూ.20,382 మాత్రమేనని ఆయన వివరించారు. యంత్రాలు కావలసిన పశుపోషకులు సమీపంలోని పశువైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు.

జగనన్న పాలనలో సంక్షేమ వెలుగులు

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- రెంటచింతలలో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళకు సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పీఆర్కే

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంట సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 42వ సచివాలయంలో 170వ రోజు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రెంటచింతలలోని రేగులమాన్యం కాలనీలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేసి నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ ఏఏ పథకాల ద్వారా ఎంత ఆర్థిక ప్రయోజనం కలిగించారో వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. తన 341 రోజుల పాటు 3,648 కి.మీ సుదీర్ఘ పాదయాత్రలో, 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 100 శాతం అమలుచేసి ప్రతి ఇంటికి సంతోషాలు తీసుకువచ్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. రెంటచింతల గ్రామాభివృద్ధికి ప్రభుత్వం రూ.8.47కోట్లు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు రూ. 57 కోట్లు ఇప్పటివరకు అందచేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందజేయడానికే సచివాలయ వ్యవస్థను, వలంటీర్లను ఏర్పాటు చేశారన్నారు. గడప గడపకు పలు సంక్షేమ పథకాలు నేరుగా అందుతుంటే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే చంద్రబాబు, టీడీపీ నేతలు నీచమైన రాజకీయాలు చేస్తూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నవశకానికి నాంది పలకడంతో ఓర్వలేక ప్రతిపక్షాలు బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. అబద్ధాలతో కాలం గడిపే చంద్రబాబును ప్రజలు నమ్మరన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందించి అవినీతి రహిత పాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికలలోనూ ఆదరించాలన్నారు. గ్రామంలో గడప గడపకు వెళ్లిన పీఆర్కేకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, ఉప సర్పంచ్ పేర్ల చౌడమ్మ, జడ్పీ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్శిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పార్టీ జిల్లా కార్యదర్శి పల్లెర్ల సత్య వెంకట రామిరెడ్డి(రాంబాబు), పల్నాడు జిల్లా అభివృద్ధి, మండల ప్రత్యేక అధికారి యల్లా మహాలక్ష్మి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గిమార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, పార్టీ నేతలు మోర్తల ఉమ, బొద్దూరి బ్రహ్మారెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, పేర్ల ముత్తయ్య, బి.సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కాసు జన్మదిన వేడుకలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



పిడుగురాళ్ల వైన్ షాపుల సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం



వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

దాచేపల్లి: అభివృద్ధిలో దాచేపల్లి దూసుకెళుతుందని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య అన్నారు. స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం కేక్ కట్ చేసి దాచేపల్లి పీహెచ్‌సీ, నారాయణపురం మానసిక దివ్యాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేపట్టారు. నగర పంచాయతీ పరిధితో పాటుగా మండలవ్యాప్తంగా ఎమ్మెల్యే కాసు జన్మదిన వేడుకలు జరిపి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, మార్కెట్‌యార్డు చైర్మన్ కలకండ అంథ్రయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్ సత్తార్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్ బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, సర్పంచ్‌లు జంగా సురేష్, కూసం నాగిరెడ్డి, వినుకొండ కోటేశ్వరరావు, తండా బుడేసా, నెమలికొండ వెంకటచారి, ఎంపీటీసీలు ఆకూరి వెంకటరెడ్డి, ఆకూరి కాశిరెడ్డి, జంగిలి నరసింహరావు, పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వంగా పద్మావతి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురజాలలో...

గురజాల: ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ సిద్ధాడపు గాంధీ ఆధ్వర్యంలో, తెలుగు బాప్టిస్టు చర్చిలో పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, నగర పంచాయతీ విప్ కౌన్సిలర్ కుక్కమూడి అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో 50 కేజీల కేక్‌ను కట్ చేసి పులిహోర పంపిణీ, నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, గుంటూరు రైల్వే బోర్డు కమిటీ సభ్యుడు కె.రవిశంకర్‌లు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, నగర పంచాయతీ విప్ డీజే నారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ కె.అంద్రెయ్య, మహిళా నాయకురాలు మహంకాళీ యశోద దుర్గా, చల్లా కాశీబాబు, నారాయణ, బండి రవికుమార్, రామారావు, షేక్ నాగులుమీరా, దేవాలయ కమిటీ చైర్మన్లు కనకం ఆదినారాయణ దత్తు, కందుల సాంబశివరావు, శరమాళ్ల శ్రీనువాసరావు, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, తదితరులున్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు..

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చింతా వెంకట రామారావు నిర్వహించారు. పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్, బీసీ సెల్ అధ్యక్షుడు కందులూరి శివయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బచ్చే మేస్త్రీ, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి, నాయకులు కుందుర్తి గురవాచారి, అల్లు పిచ్చిరెడ్డి, గురవారెడ్డి, పతంగి అమర్, ఉన్నం శ్రీను, బాలస్వామి, గార్లపాటి వెంకటరెడ్డి, కాకరపర్తి రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కొమ్ము కల్యాణ్ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. జబ్బీర్, ఆరీఫ్, నరేంద్ర, అవినాష్, ఇర్లా శశి, బూషి కోటి, మరియబాబు మేస్త్రీ, కోటేశ్వరరావు మేస్త్రీ పాల్గొన్నారు. పిడుగురాళ్ల సర్కిల్ వైన్‌షాప్ సిబ్బంది ఆధ్వర్యంలో కొండమోడులోని వీరమ్మ కాలనీలోని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చల్లా పిచ్చిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గార్లపాటి వెంకటరెడ్డి, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్ తదితరులు పాల్గొన్నారు. లెనిన్ నగర్‌లోని మదర్ థెరిసా వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. మాచవరం కో–ఆప్షన్ సభ్యుడు షేక్ మహమ్మద్ జానీ, దాచేపల్లి కో–ఆప్షన్ సభ్యుడు షేక్ హుస్సేన్, గురజాల కో–ఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్ పాల్గొన్నారు. నంద్యాల బాబు, తురక సత్యరాజు ఆధ్వర్యంలో కోళ్లూరు ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో మహా అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి, కౌన్సిలర్ కొక్కెర శ్రీనివాసరావు పాల్గొన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా క్యాన్సర్‌తో గుంటూరులో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన షేక్ సైదాబీకి రూ. 15వేల ఆర్థిక సహాయాన్ని పిడుగురాళ్ల కో–ఆప్షన్ సభ్యుడు జబ్బీర్, ఆరీఫ్‌ల ఆధ్వర్యంలో అందజేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం..

గురజాల: స్థానిక అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ కర్రా ప్రగతి కోటేశ్వరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని చల్లగుడిపాడు గ్రామంలో వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ, చలమయ్య ఆధ్వర్యంలో జన్మిదిన వేడుకలను నిర్వహించారు. కావూరి అంజిబాబు, బత్తుల ప్రసాద్, ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 108 కేసులు పరిష్కారం



మున్సిఫ్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి శారద

మాచర్ల: ప్రతి కక్షిదారుడు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల మండల న్యాయ సేవాకమిటీ చైర్మన్, మున్సిఫ్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ కోర్టు అదనపు జడ్జి ఎస్.శారద అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. మొత్తం 108 కేసులను పరిష్కరించి రాజీ చేశారు. అందులో భాగంగా 28 సివిల్ కేసులు, 8 చెక్‌బౌన్స్ కేసులు, 8 గృహ హింస కేసులు, 60 క్రిమినల్ కేసులు, మరో నాలుగు వివాద కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో సీనియర్ న్యాయవాదులు గట్ల సత్యనారాయణరెడ్డి, రమావత్ రామానాయక్, కేశం శ్రీనివాసరావు, గంధ్రకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

277 కేసులు పరిష్కారం...

పిడుగురాళ్ల: పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ అదాలత్‌లో 277 కేసులను పరిష్కరించామని న్యాయమూర్తి ఎం. మురళీగంగాదర్‌రావు తెలియజేశారు. సివిల్ 10, మనోవర్తి 4, డీవీసీ 4, బీఎస్ఎల్ పీఎల్‌సీ కేసులు 12, క్రిమినల్ కేసులు 40, ఎస్‌టీసీలు 184 పరిష్కరించినట్లు తెలియజేశారు.

ప్రత్యేక అవసరాల పిల్లల పోటీల్లో బహుమతులు

క్రోసూరు: ప్రత్యేక అవసరాల పిల్లలకు సమగ్రశిక్ష ఏపీ, అమరావతి నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల్లో మండలంలోని దొడ్లేరుకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు ఎంఈవో ఎం. గణేష్ శనివారం తెలిపారు. నరసరావుపేట శంకరభారతిపురం జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో ఇంటలెక్చువల్ డిసేబిలిటీ, సెరిబ్రల్ పాలసీ, బ్లెండ్, ఆటిజం, లోకోమోటార్ డిజేబిలిటీ, హియరింగ్ ఇంపైర్‌మెంట్ గల వివిధ విభాగాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇందులో మండలంలోని దొడ్లేరుకు చెందిన తిరుమలనాగేశ్వరరావు(ఇంటలెక్చువల్ డిసేబిలిటీ), ఉసర్తి మాధవి(హియరింగ్ ఇంపైర్‌మెంట్) రన్నింగ్, షాట్‌పుట్‌లలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారని ఎంఈవో వెల్లడించారు.

కేజీబీవీలో భోజనం నాణ్యతపై సమగ్ర విచారణ



పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈఓ శామ్యూల్

గోళ్ళపాడు(ముప్పాళ్ల): కేజీబీవీ పాఠశాలలో భోజనం నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందివ్వాలని జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ ఆదేశించారు. మండలంలోని గోళ్లపాడులో కేజీబీవీ పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఆహారం సరిగ్గా ఉండటం లేదని శుక్రవారం ఎంఈవోకు అందిన ఫిర్యాదు మేరకు విద్యార్థినులతో మాట్లాడి సమస్యల్ని తెలుసుకున్నారు. సోమవారం నుంచి మెనూ ప్రకారం ఆహారం అందివ్వడం లేదని గుర్తించారు. మజ్జిగ సరిగ్గా ఉండటం లేదని, కూరలు కూడా ఉడకకుండా వడ్డిస్తున్నారని, పలు సమస్యల్ని విద్యార్థినులు డీఈవో దృష్టికి తెచ్చారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని, ఇబ్బందులు తలెత్తితే చర్యలు తీసుకుంటామని పాఠశాల ప్రత్యేకాధికారిని మందలించారు. సరుకుల సరఫరాలో సమస్యలుంటే తమకు దృష్టికి తేవాలని చెప్పారు. విద్యార్థుల్ని ఇబ్బందులు పెట్టవద్దని ఉపాధ్యాయినులకు సూచించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, వాటికి తూట్లు పొడిచేలా పని చేయకూడదని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు ఆహారాన్ని వడ్డించారు. ఆయనతో పాటు కస్తూరిబా పాఠశాలల అసిస్టెంట్ ఏసీడీ మాధురి, ఏడీ నాంచారయ్య ఉన్నారు.

ప్రభుత్వ బీమా పథకాలు బాధితులకు వరం



నకరికల్లు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాధితులకు వరంలాంటివని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చీమలమర్రి, దేచవరం, రూపెనగుంట్ల గ్రామాల్లోని సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులకు ప్రమాద బీమా పథకాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా పథకాలకు లబ్ధిదారుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం మనందరి బాధ్యతని తెలిపారు. ప్రధానంగా బీమా పథకాలు కుటుంబాలకు అండగా ఉంటాయని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకటరావు, రమణారెడ్డి, సాంబయ్య, రామారావు పాల్గొన్నారు.

దొంతిరెడ్డి శివారెడ్డికి ఆంధ్రా విశ్వవిద్యాలయం డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న దొంతిరెడ్డి శివారెడ్డి

నగరంపాలెం: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన దొంతిరెడ్డి శివారెడ్డికి ఆంధ్రా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. హైదరాబాద్‌లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌లో పనిచేసిన ఆయన అక్కడి మానవ వనరుల అభివృద్ధి విభాగంలో అమలు చేస్తున్న వివిధ విధానాల సమర్థతపై పరిశోధన చేసి, తన పరిశోధన వ్యాసాన్ని సమర్పించారు. ఈ వ్యాసాలను పరిశీలించిన ఆంధ్ర యూనివర్సిటీ మానవవనరుల నిర్వహణ విభాగం (హెచ్‌ఆర్‌ఎం)లో పీహెచ్‌డీ డిగ్రీని శనివారం జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రొఫెసర్ పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ దొంతిరెడ్డి శివారెడ్డికి డాక్టరేట్ అందజేశారు.

- డాక్టర్ శివారెడ్డి బాల్యమంతా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లిలో జరిగింది. ఆయన తండ్రి దొంతిరెడ్డి బాపిరెడ్డి సామాన్య రైతు. తల్లి అనసూయ గృహిణి. పదోతరగతి వరకు బ్రాహ్మణపల్లిలో చదువుకున్నారు. ప్రైవేటుగా డిగ్రీ, ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంహెచ్‌ఆర్‌ఎం డిగ్రీలు చేశారు. 1994లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా చేరారు. నాలుగేళ్ల తర్వాత శాశ్వత ఉద్యోగిగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. మారుమూల ప్రాంతం నుంచి వచ్చినా స్వశక్తితో ఎదిగి, డాక్టరేట్ కూడా సాధించిన ఆయన.. తన డాక్టరేట్‌ను తల్లి అనసూయకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల పల్లెల నుంచి వచ్చినా, ఆసక్తి ఉంటే ఎంత ఎత్తుకైనా ఎదగొచ్చని, చదువు విషయంలో కూడా ప్రతిభకు ఆకాశమే హద్దని డాక్టర్ శివారెడ్డి తెలిపారు.

రాజీ మార్గమే రాజ మార్గం

సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకటలక్ష్మి



పట్టణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకటలక్ష్మి

సత్తెనపల్లి: రాజీ మార్గమే రాజ మార్గమని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డి. నాగ వెంకటలక్ష్మి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌కు సత్తెనపల్లి పరిధిలోని నాలుగు న్యాయస్థానాల్లో అనూహ్య స్పందన వచ్చిందన్నారు. లోక్ అదాలత్ విజయవంతానికి న్యాయవాదులు, పోలీసుల కృషి మరవలేనిదని తెలిపారు. కక్షిదారుల్లో కూడా బాగా అవగాహన పెరిగిందని చెప్పారు. మొత్తం మూడు బెంచ్‌లుగా నిర్వ హించారు. ఒకటో బెంచ్‌కు న్యాయమూర్తిగా సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకటలక్ష్మి, సభ్యులుగా న్యాయవాది నలబోతు వెంకటేశ్వర్లు వ్యవహించారు. రెండో బెంచ్‌కు సత్తెనపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కె.ప్రశాంతి, సభ్యులుగా న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, మూడో బెంచ్‌కు సత్తెనపల్లి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్, సభ్యులుగా న్యాయవాది బి.అమర్ నాయక్ వ్యవహరించారు. మొత్తం 709 కేసులు పరిష్కారం అయ్యాయి.

ఆకట్టుకున్న ఎండుమిర్చి భారీ దండ



పీఆర్కే, పీవీఆర్‌లను ఎండుమిర్చి భారీ దండతో ఘనంగా సన్మానిస్తున్న నేతలు

రెంటచింతల: ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను వైఎస్సార్ సీపీ నేతలు ఎండుమిర్చి భారీ దండతో ఘనంగా సన్మానించడం విశేషంగా ఆకట్టుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి పాల్గొన్న ప్రభుత్వ విప్ పీఆర్కేను, యువజన నేత పీవీఆర్‌లకు ముందుగా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పల్నాటి పౌరుషాన్ని ప్రతీకగా చరిత్రలో ఎవరూ ఎప్పుడూ తయారు చేయించని విధంగా రూ.62 వేల వ్యయంతో రెండు క్వింటాళ్ల ఎండుమిర్చితో తయారు చేయించిన భారీదండ ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది.

పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- కేబీఆర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



పూర్వ విద్యార్థుల వితరణతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి, పరిశీలిస్తున్న పీఆర్కే

మాచర్ల: కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాల పూర్వ విద్యార్థులు స్పందించి కళాశాల అభివృద్ధికి రూ.12లక్షలు అందించటం అభినందనీయమని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన 1977–83 విద్యా సంవత్సరాలకు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల వితరణతో ప్రారంభించిన కంప్యూటర్ ల్యాబ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న వారు, మరచిపోకుండా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా సాయం అందించటం సంతోషకరమన్నారు. తాను సైతం తన వంతు కళాశాల చుట్టూ ఫెన్సింగ్‌కు రూ. 5లక్షలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ వేముల నాగయ్య, ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారిలు అధ్యక్షత వహించారు. పూర్వ విద్యార్థులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, గాదె కిరీటిరెడ్డి, దుర్గా ప్రసాద్, దాత బుర్రి సుధాకర్ బాబు, పసుపులేటి నాగేశ్వరరావు, కోలా ఝాన్సీ, ఐవీ నాగమణి, కొడాలి రాజేంద్రప్రసాద్, డాక్టర్ బండారు సుబ్బారావు, పుష్పవర్ధనరావు, రామరాజు చంద్రశేఖర్‌రావు, ఎస్ఎం ఇస్మాయిల్, మారం రత్నాకర్‌రావు, జక్కా శ్రీనివాసరావు తదితరులున్నారు.

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం



నర్సరావుపేటలో చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శిస్తున్న పీవీఆర్

వెల్దుర్తి: మండలంలోని గొట్టిపాళ్ల గ్రామంలో ఆగస్టు 29న జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడి నర్సరావుపేట జీబీఆర్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న రాజబోయిన రవీంద్ర, పొన్నాల వెంకటేశ్వర్లు, సూదనబోయిన ఆంజనేయులును వైఎస్సార్ సీపీ మూడు జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్న వారిని తెలుగుదేశం పార్టీ వారు తమ ఉనికి కాపాడుకునేందుకు రెచ్చగొడుతున్నారన్నారు. కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. గ్రామాలలో గొడవలు జరగటం వలన కుటుంబాలు ఇబ్బందులు పడి రోడ్డు పాలవుతాయన్నారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు రెచ్చగొట్టే విధానాలు మానుకొని ప్రశాంతంగా జీవించాలన్నారు. జెట్టిపాలెం సర్పంచ్ కాయకోకుల రామాంజనేయులు, కౌన్సిలర్ మస్తాన్, వైఎస్సార్ సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, పిన్నెల్లి రవితేజారెడ్డి, తోట శివ, లింగారెడ్డి, చింతా మురళి తదితరులున్నారు.